RNI:TGTEL/25/A0237

మన సాక్షి

గొంతుక

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి 512 పేజీలు 04శనివారం21 నవంబర్2026





తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం!

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణను 2047 నాటికి దేశ ఆర్థికాభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రాజెక్టులతో ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువస్తామన్నారు. గత మూడేళ్లలో 65 శాతం కార్యక్రమాలు అమలు చేశామని, మిగిలిన వాటిని రెండేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ పెట్టుబడిదారులను ఆహ్వానించారు.విద్యారంగంలో సంస్కరణలకు ప్రాధాన్యత ఇస్తున్నామని, రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల డ్రాపౌట్స్ తగ్గించేందుకు ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్య పరిధిలోకి తీసుకొచ్చే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.



పిల్లల ప్రతిభకు ప్రోత్సాహం..

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ బాలోత్సవం ఆరో పిల్లల జాతర కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ కళారూపాల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులను మంత్రి అభినందించారుఅనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ బాలోత్సవాల నిర్వహణకు రూ.25 లక్షలు మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యతో పాటు క్రీడలు, కళలు, ఇతర నైపుణ్యాలను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కులు, ర్యాంకులతో అంచనా వేయకూడదని, వారిలోని అంతర్లీన సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే సామాజిక బాధ్యతపై పిల్లలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.



గ్లోబల్ హెల్త్‌కేర్ హబ్‌గా తెలంగాణ

మన సాక్షి గొంతుక డెస్క్ ఆరోగ్య రంగంలో తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ మెడికల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.సచివాలయంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ హెల్త్‌కేర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాల్లో వస్తున్న మార్పులు, వైద్య సేవల విస్తరణ, వైద్య విద్య, నైపుణ్యాల పెంపుపై చర్చించారు.తెలంగాణలో ప్రపంచస్థాయి వైద్య నిపుణులు, అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు సమన్వయంతో పనిచేసి రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్‌ను కృత్రిమ మేధ, పరిశోధన, సాంకేతిక ఆధారిత వ్యాపారాలకు అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఐక్యరాజ్యసమితి వేదికగా 1వీ1దీ సంస్థ నిర్వహించిన గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి తెలంగాణలో ఐటీ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏఐ, అధునాతన తయారీ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను అంతర్జాతీయ ప్రతినిధులకు వివరించారు.సాంకేతిక అభివృద్ధి ప్రజల జీవితాల్లోనూ మార్పు తీసుకురావాలని, వైద్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి రంగాల్లో ఏఐ వినియోగాన్ని పెంచాలని అన్నారు. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందిస్తూ, వారి ఆలోచనలను ప్రపంచస్థాయి ఆవిష్కరణలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.



RNI:TGTEL/25/A0237
మన సాక్షి
గొంతుక

కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన

ఏశమోని కుమార్



(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్దపులి నాగారం గ్రామ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏశమోని కుమార్ కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, జరుగుతున్న అవినీతి అంశాలను కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేఎల్ఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్బోనకల్:స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, బోనకల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, యుక్తవయస్సులో కలిగే శారీరక,మానసిక మార్పులపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఇన్ఛార్జి ప్రిన్సిపాల్ జిడ్డి జోనతాన్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వేముల స్రవంతి,డాక్టర్ వడ్డెబోయిన కావ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ వేముల స్రవంతి మాట్లాడుతూ... యుక్తవయస్సు ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని,ఈ సమయంలో బాలబాలికల్లో అనేక శారీరక,మానసిక, హార్మోన్ల మార్పులు సహజంగా చోటుచేసుకుంటాయని వివరించారు. ఈ మార్పుల పట్ల విద్యార్థులు ఎలాంటి భయాలు,అపోహలకు గురికాకుండా సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతిరోజూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం,శుభ్రమైన దుస్తులు ధరించడం,పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం,తగినంత నిద్రపోవడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.బాలికలకు రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శానిటరీ ప్యాడ్ల వినియోగం, వాటిని నిర్ణీత సమయంలో మార్చుకోవడం,ఏవైనా ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.బఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు ఎ రాజేంద్ర కుమార్,పి లక్ష్మీకాంతం,డి పద్మావతి,ఎస్ రాజేంద్ర,టి యశోద,కె శాంతిప్రియ, లైబ్రరీ సిబ్బంది ఎన్.ఏ మోహన్,యూడీసీ మదర్ సాహెబ్,బి బుజ్జమ్మ.యాత్ర అరుణ, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఇందిరమ్మ బీమా కొండంత అండ



మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్మధిర:నిరుపేద,మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రతకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని తీసుకొచ్చిందని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.శుక్రవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు వార్డులో పథకం నమోదు ప్రక్రియను ఆమె లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ...మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దార్శనికతతోనే ఈ బృహత్తర పథకం కార్యరూపం దాల్చిందని కొనియాడారు.ఇంట్లో దీపం వెలుగుతున్నంత సేపే సందడి ఉంటుందని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆ ఇంటికి కొండంత అండ అని తెలిపారు.ఆ పెద్దదిక్కుకు అనుకోని ఆపద వస్తే కుటుంబం రోడ్డున పడకూడదని, పిల్లల చదువులు ఆగకూడదన్న ఉన్నత ఆశయంతో భట్టి విక్రమార్క ఈ పథకానికి రూపకల్పన చేశారని ప్రశంసించారు.ఒక్క పైసా భారం లేకుండానే జీవితకాల భద్రత, లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా, ఆ పూర్తి ఆర్థిక భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తోందని సుజాత స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్ కుమార్,కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరావు,బానోతు రమణ నాయక్,శ్రీపాల శెట్టి వెంకటరావు,నగరికంటి రాజేశ్వరి,బోడపూడి రేవతి,బొల్లెద్దు విజయ్ కుమారి,షేక్ రసీదున్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,జిల్లా నాయకులు మిరియాల వెంకటరమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రారంభం



మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్మధిర:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని మధిర మండలంలోని సిరిపురం,వెంకటాపురం గ్రామాల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచులు దుంప పద్మ, వెంకటేశ్వర్లరెడ్డి,పరుచూరి హరినాథ్,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి,మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, మార్గదర్శకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.కుటుంబంలో ఎవరికి బీమా చేయించుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చు.బీమా కోసం ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.గ్రామ పంచాయతీల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో నమోదు చేసుకోవాలి.నమోదు సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ఆధార్కు అనుసంధానమైన మొబైల్ నంబర్,కుటుంబ సభ్యుల వివరాలు,నామినీ వివరాలు అందించాలి.ఈ పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు అనుకోని ఆపద సమయంలో కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తుందని విజయకుమార్ తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు,షేక్ జాకీర్ హుస్సేన్,జానీ తదితర కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కిషోర్ నాయక్ గృహప్రవేశ వేడుకకు హాజరైన దయాకర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20 కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు భానోత్ కిషోర్ నాయక్ గృహప్రవేశ వేడుక 26వ డివిజన్ పరిధి(పెద్దతండా) లో శుక్రవారం జరగగా.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన క ఎంపీడీఓ



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే నూతనంగా ప్రారంభించబడిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం కూసుమంచి మండలం ధర్మతండ గ్రామపంచాయతీలో కూసుమంచి ఎంపీడీఓ జస్వంత్ కుమార్ ప్రారంభిం చారు. ఈ పథకం తెలంగాణ లోని అనేక పేద కుటుంబాలకి ఉపయోగపడుతుందని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య గల అర్హత గల కుటుంబ సభ్యులు తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. అనుకోని పరిస్థితుల్లో లబ్ధిదారుడు చనిపోతే ఆ కుటుంబానికి ప్రభుత్వం చే ఐదు లక్షల రూపాయలు ఉచిత భీమా అందించబ డును. ఆ డబ్బు ఆ కుటుం బానికి ఎంతో తోడ్పాటున ఇస్తుంది. కావున గ్రామంలోని అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జర్పుల కిరణ్మయి, ఉప సర్పంచ్ వడిత్య నాగేశ్వరావు , పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కేశ్వాపురం, చేగోమ్మ , జీళ్లచెరువు పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, వార్డ్ నెంబర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా"తో పేదలకు ఎంతో లబ్ధి



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20 రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకంతో పేదలకు చాలా మేలు జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపా లిటీలోని 4వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బోయిన కుమారి, ఆరెకోడు గ్రామంలో పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, సర్పంచ్ ఆరెంపుల రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక శిబిరాలను సందర్శిం చారు. ఏదులాపురం 4వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి లతో కలిసి స్థానికుల వివరాలను పోర్టల్ లో ఆన్ లైన్ చేయించారు. ఆరెకోడు లో.. ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా కార్య క్రమాల్లో.. దయాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల వారికి రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తి ప్రీమియం మన ప్రజా ప్రభుత్వమే భరిస్తుందని, నెల రోజులపాటు కొనసాగే నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు బానోత్ నాగేంద్ర ప్రసాద్, దివ్య, బుర్రా మహేష్, ఆరెకోడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గునిగంటి రమేష్, సీనియర్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సిలివేరు బాబు, పలువురు సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా
కాక రాములు ప్రమాణ స్వీకారం..!!



మన సాక్షి గొంతుక, నవంబర్ 20, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు
బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కాక రాములుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు కాక రాములును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కాక రాములు రైతుల సంక్షేమానికి, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పార్టీకి, ప్రజలకు ఆయన అందిస్తున్న సేవలకు తగిన గుర్తింపు లభించడం సంతోషకరమని పేర్కొన్నారు. కాక రాములు నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా పనిచేస్తూ రైతుల అభ్యున్నతికి, మార్కెట్ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు మరోసారి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల ప్రొసీడింగ్ కాపీ పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన కేఎల్ఆర్



(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:)మహేశ్వరం నియోజకవర్గంలో రేపు (నవంబర్ 21) జరగనున్న పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి ఖాకీ ఈశ్వర్ ఫంక్షన్ హాల్‌లో చేపడుతున్న ఏర్పాట్లను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) సంబంధిత ఆర్డీవోతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించనున్న ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లు, లబ్ధిదారులకు కల్పించాల్సిన సౌకర్యాలు, అధికారుల సమన్వయం, పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు సంబంధించిన అంశాలను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వృద్ధులు, దివ్యాంగులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా లబ్ధిదారులకు తాగునీరు, కూర్చునేందుకు తగిన సౌకర్యాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ఎలాంటి జాప్యం లేకుండా సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు

కందుకూరులో వైద్య సేవలకు మరో ముందడుగు!



(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కే ఎల్ ఆర్) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ..."ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో శ్రీహిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. వైద్యులు సేవాభావంతో, అంకితభావంతో పనిచేస్తూ పేద మరియు సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి. ఈ ఆసుపత్రి కందుకూర్ మండల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడాలని, వైద్య రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందుకూర్ మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైద్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20 పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో మంజూరైన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యం అని అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న తమ కల నెరవేరుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ కుటుంబాలకు సొంతింటి భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జశ్వంత్ కుమార్, మాజీ ఎంపీపీలు జూకురి గోపాలరావు, రామ సహాయం వెంకట రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు బోడ వీరునాయక్, తెల్ల మేకల భవిత కనకయ్య, మేడిపల్లి విజయ, సల్వాది గురుమూర్తి, కందునూరి మంగమ్మ మల్లేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం బాలకృష్ణారెడ్డి, కంచర్ల జీవన్ రెడ్డి, పొట్ట పింజర నాగేశ్వరరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం:



సత్తుపల్లి నవంబర్ 20 మన సాక్షి న్యూస్ :భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను సత్తుపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ దేశ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, దేశ ఐక్యత, సమగ్రత కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, వ్యవసాయ రంగాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ఇందిరాగాంధీ సేవలు, త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని తెలిపారు. పేదల సంక్షేమం, బ్యాంకుల జాతీయీకరణ.హరిత విప్లవం.వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని గుర్తుచేశారు. ఆమె ధైర్యసాహసాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లగుళ్ల నరసింహారావు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ రిహన కమల్ పాషా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం.ఇందిరమ్మ జీవిత బీమాకు శ్రీకారం:



నవంబర్ సత్తుపల్లి నవంబర్ 20 మన సాక్షి న్యూస్ :ప్రజా సంక్షేమమే లక్ష్యం.. ఇందిరమ్మ జీవిత బీమాకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శ్రీకారం.పలు ప్రాంతాల్లో స్వయంగా ప్రారంభించి ప్రజలకు అవగాహన.. అర్హులందరికీ పథకం చేరాలంటూ పిలుపు!సత్తుపల్లి: ప్రజల అవసరాలను గుర్తిస్తూ.. వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని నియోజకవర్గ ప్రజలకు చేరువ చేసేందుకు స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పథకాన్ని స్వయంగా ప్రారంభించి ప్రజలకు వివరించారు.నవంబర్ 19 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యక్షంగా పాల్గొని పథకం ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. కేవలం ప్రారంభోత్సవానికే పరిమితం కాకుండా ప్రజలతో మమేకమై, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు.18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కుటుంబానికి అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆర్థికంగా అండగా నిలవడమే ఇందిరమ్మ జీవిత బీమా ప్రధాన ఉద్దేశమని వివరించారు.ప్రజల మధ్యకు వెళ్లి.. వారి అవసరాలను తెలుసుకుని.. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు చేర్చాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేస్తున్న క్షేత్రస్థాయి కార్యక్రమాలు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ప్రజలకు నేరుగా పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఆమె చొరవ తీసుకుంటున్నారు.ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ జీవిత బీమా కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A0237
మన సాక్షి
గొంతుక
శనివారం21 నవంబర్2026

ప్రతి ఇంటికి ఇందిరమ్మ కుటుంబ బీమా



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20
కూసుమంచి మండలం నరసింహుల గూడెం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కలికిరి సరిత లింగయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ "ఇందిరమ్మ కుటుంబ బీమా" పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా మరో కీలకమైన సంక్షేమ పథకాన్ని ప్రారంభించడమే దీనికి నిదర్శనమన్నారు. కుటుంబంలో అనుకోని కారణాల వల్ల సభ్యులు ఎవరైనా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ పాలనలో రూ. 5 లక్షల ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేయనున్నారన్నారు. ఈ పథకం ద్వారా ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పించడం ప్రజా పాలన ప్రధాన లక్ష్యమన్నారు ఈ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ భీమా సంక్షేమ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామ న్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందిస్తూ సంక్షేమ కార్యక్ర మాలను వివరించడంతో పాటు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా చేయుతనం దిస్తూ కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఇందిరమ్మ భీమా సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ధన్యవాదాలు ! తెలుపుతున్నామన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ఇందిరమ్మ జీవిత బీమా లక్ష్యం..



మన సాక్షి జుక్కల్ ఆర్ సి నవంబర్ 20
కామరెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కార్యక్రమాన్ని శుక్రవారం కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ మండలం సుల్తాన్ నగర్ గ్రామంలో డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సాయం అందించడం ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కుటుంబరావు, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఏపీఎం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజా పండరి, గ్రామ సర్పంచ్, గ్రామ అధ్యక్షుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

మహేశ్వరం శివగంగా ఆలయంలో
ప్రత్యేక పూజలు



(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ జిహెచ్ఎంసి మాజీ కౌన్సిలర్ జాపాల భవన సుధాకర్ జన్మదిన సందర్భంగా మహేశ్వరం శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. మాజీ కౌన్సిలర్ జపాల భవన సుధాకర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో.. మహేశ్వరం మండల కుమ్మర సంఘం అధ్యక్షులు మాడుగుల కృష్ణ , రాజు ,శ్రీను, కుమార్ ,శ్రీశైలం, బాలరాజ్ ,రవి, కాసుల సురేష్ సిరిగిరిపురం మాజీ సర్పంచ్ , నరేష్, శంకర్, శివ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

వస్త్రాలంకరణ కార్యక్రమంలో
ఎల్ఐసి బృందం



కాల్వ శ్రీరాంపూర్, నవంబర్ 20 (మన సాక్షి) ముస్కు
అశోక్....మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన కటకం శ్రీనివాస్ – స్వరూప దంపతుల కూతుర్లు నిత్య, బిందు, అన్విక నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం బంధుమిత్రులు స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు పెద్దపల్లి ఎల్ఐసి ఏజెంట్లు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి చిన్నారులను ఆశీర్వదించారు.ఆశీర్వదించిన వారిలో ఎల్ఐసి ఏజెంట్లు ముస్కు అశోక్, సర్దాన్ రమేష్, అనుముల రాజు, ఆవు నూరి లక్ష్మణ్, బసవత్తుల జ్ఞానేంద్ర చారి, లోమిట మహేందర్, వారితోపాటు గాదర్ల వెంకట రాజం, కూస సతీష్, ముస్కు శ్రీనివాస్, గొర్ల రాజు, మంద సతీష్, జిల్లల నరేష్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ దగ్ధం



మన సాక్షి గొంతుక / హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని ముచ్చర్ల నాగటి చెరువు కింద శుక్రవారం విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ వరి కోత మిషన్ కాలి బుడిదైంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముచ్చర్ల గ్రామానికి చెందిన రైతు కిష్టయ్య తన వ్యవసాయ పొలంలో హార్వెస్టర్ మిషన్ తో వరి కోస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు ఒక్కసారిగా మిషన్ పై పడటంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి హార్వెస్టర్ పూర్తిగా దగ్ధమైనట్లు స్థానికులు వెల్లడించారు. ఈ విద్యుత్ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని కలగకపోవడం అదృష్టమని స్థానికులు అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కిందికి వేలాడుతున్న వైర్లను సరిచేసి రైతులకు పశువులకు ఎలాంటి హాని కలవకుండా చూడాలని స్థానికులు విద్యుత్ అధికారులను వేడుకొన్నారు.

ఆపదలో ఉన్న ఒక కుటుంబానికి సాయం చేసిన. :
పురేందర్ రెడ్డి



కూకట్పల్లి మన స్వాక్షి గొంతుక ప్రతినిధి నవంబర్ 20వివేకానంద నగర్ డివిజన్ లో సప్తగిరి కాలనీ ఎం సి ఆర్ మైథిలి అపార్ట్మెంట్ దగ్గర కొన్ని సంవత్సరాల నుంచి నాగరాజు వాచ్మెన్ గా పనిచేయుచున్నారు నాగరాజు కాలికి గాయమై ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే అపార్ట్మెంట్ అధ్యక్షులు అభిలాష్ రెడ్డి శివకుమార్ అపార్ట్మెంట్ వాసులు అందరూ కలిసి సుమారు 20,000 వేలు ఆర్థిక సాయం నాగరాజు కుటుంబానికి చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చే 20000 వేలు ఆర్థిక సాయం నాగరాజుకు అందజేయడం జరిగింది అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మానవ సేవ మంచి మనసుతో చేయడం అపార్ట్మెంట్ వాసులు ఈ విధంగా ఆర్థిక సాయం చేయటము మంచిదని చాలా సంతోషం ఉందని అపార్ట్మెంట్ వాసులను కొనియాడారు ఈ కార్యక్రమంలో పి సూర్యనారాయణ విద్యాధరరావు తదితరులు పాల్గొన్నారు అపార్ట్మెంట్ వాసులకు పేరుపేరునా పురంధర్ రెడ్డి అభినందనలు తెలిపారు

ఎల్ నినోను ఎదుర్కొనే శక్తిని ప్రజా ప్రభుత్వానికి ఇవ్వాలి



మల్యాల,నవంబర్ 20(మన సాక్షి)ప్రపంచానికి సవాలుగా మారిన ఎల్ నినో (కరువు) పరిస్థితులను ఎదుర్కొనే శక్తిని సీఎం రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రభుత్వానికి ప్రసాదించాలని కొండగట్టు అంజన్నను వేడుకున్నట్లు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్లతో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.?అనంతరం స్పీకర్ మాట్లాడుతూ 60 ఏళ్లకు ఒకసారి జరిగే చందనోత్సవంలో స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవడం అదృష్టమన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి అంజన్న కొండంత ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు. కరువు దృష్ట్యా ప్రభుత్వ సూచనలను ప్రజలు పాటించాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. బాసర నుండి భద్రాచలం వరకు కోట్ల రూపాయలతో సీఎం ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని, సీఎం మరియు స్పీకర్ సహకారంతో కొండగట్టు అభివృద్ధికి ప్రత్యేక నిధులు సాధిస్తామని హామీ ఇచ్చారు.ఎల్ నినో కరువును ఎదుర్కొనే శక్తిని సీఎం రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రభుత్వానికి ప్రసాదించాలని కొండగట్టు ఆంజనేయ స్వామిని వేడుకున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు.60 ఏళ్లకు ఒకసారి జరిగే చందనోత్సవంలో స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవడం అదృష్టమని స్పీకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.ఎల్ నినో దృష్ట్యా ప్రభుత్వ సూచనలను ప్రజలు తప్పకుండా పాటించాలని స్పీకర్ కోరారు.?సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కొండగట్టు ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు సాధిస్తామని స్పీకర్, మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, వెలమ సంక్షేమ సంఘం చైర్మన్ నర్సింగరావు, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మల చుట్టూ పెద్దపల్లి రాజకీయం.. ప్రజా సమస్యలు పక్కకు.. రాజకీయ నిరసనలే ముందుకు!



పెద్దపల్లి, నవంబర్ 20 (మన సాక్షి):ముస్కు అశోక్.....పెద్దపల్లి జిల్లా రాజకీయాలు ప్రస్తుతం దిష్టిబొమ్మల దహనాలతో వేడెక్కుతున్నాయి. రాజకీయ పార్టీల మధ్య నిరసనలు, ప్రతి నిరసనకు ప్రతినిరసనతో పట్టణంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా హీటెక్కింది.రెండు రోజుల క్రితం రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పెద్దపల్లిలో బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. దీనికి ప్రతిగా మరుసటి రోజు కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఇక్కడితో ఆగని రాజకీయ వివాదం.. మరోసారి బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పోలీసుల కళ్లుగప్పి బీజేపీ నాయకులు పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.పెద్దపల్లి ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో ఉన్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు.. వాటిని పక్కనపెట్టి దిష్టిబొమ్మల దహనాలు, పరస్పర విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ పార్టీలు పోటీపడాల్సింది పోయి.. దిష్టిబొమ్మల దహనాల్లో పోటీపడటంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు కావాల్సింది దిష్టిబొమ్మల రాజకీయాలు కాదు.. సమస్యలకు పరిష్కారాలుమరి ఇప్పటికైనా రాజకీయ నాయకులు నిరసనల రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తారా? లేక దిష్టిబొమ్మల చుట్టూనే పెద్దపల్లి రాజకీయం తిరుగుతుందా? వేచి చూడాలి.

టిప్పు సుల్తాన్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మహేశ్వరం ముస్లిం కమిటీ నాయకులు



(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా పోలీస్ స్టేషన్ పక్కన మహేశ్వరం ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ స్వతంత్ర సమరయోధుడు తొలి ముస్లిం వీరుడు దేశం కోసం ప్రాణాలర్పించిన భారతదేశ ముద్దుబిడ్డ అలుపెరుగని పోరాట యోధుడు.భారతదేశ చరిత్రలో ధైర్యసాహసాలకు, దేశభక్తికి, పోరాట పటిమకు ప్రతీకగా నిలిచిన వీర యోధుడు మైసూరు పులి టిప్పు సుల్తాన్ 275 వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాముబ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప యోధుడు టిప్పు సుల్తాన్. తన రాజ్యాన్ని, ప్రజలను కాపాడుకోవడానికి చివరి శ్వాస వరకు పోరాడిన ఆయన వీరత్వం, త్యాగం, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.టిప్పు సుల్తాన్ ఆశయాలను, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలని, కులమతాలకు అతీతంగా ఐక్యత, సోదరభావం, దేశ సమైక్యతను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నాముతూ వీర యోధుని 275 వ జయంతి సందర్భంగా యావత్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, టిప్పు సుల్తాన్‌కు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ జామా మజీద్ ఇమామ్ సహాబ్ సయ్యద్ అహ్మద్ అలీ, ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి వక్ఫ్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, ముస్లిం కమిటీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్, ముస్లిం కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కోశాధికారి మహమ్మద్ అబ్దుల్ గులం దస్తగీర్ హాజీ, జామా మజీద్ మౌజన్ సహాబ్ మహమ్మద్ ముస్తాక్ ఖాద్రి, చోటి మజీద్ ఇమామ్ సహాబ్ సయ్యద్ అమేర్ అలీ, మజీద్ ఇ హజరత్ కమల్ షావలి రహమతుల్లా అలై మౌజన్ సహాబ్ మహమ్మద్ సాజిత్ మీర్జా, గ్రామ పెద్ద మహమ్మద్ అబ్దుల్ వాహెద్ ముక్రామ్, మహమ్మద్ అబ్దుల్ వహీద్, గ్రామ యువకులు సయ్యద్ ఖలీక్ అలీ జమీల్, సయ్యద్ సోహెల్ అలీ, సయ్యద్ అత్తర్ అలీ, సయ్యద్ ఫైజాన్ అలీ, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి జుక్కల్

నియోజకవర్గ నాయకులు



మన సాక్షి జుక్కల్ ఆర్ సి నవంబర్ 20 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. వరంగల్‌లో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జుక్కల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాదవ్ ఈశ్వర్ ఆధ్వర్యంలో మైబాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జాదవ్ సంజు, మాజీ వార్డు సభ్యుడు దత్తు, సాయిని ప్రవీణ్, రాము తదితరులు పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న నూతనంగా చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణలో సామాజిక న్యాయం, బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..

మహేశ్వరం మండల్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా

బొల్లెపాక జంగయ్య



(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:)రంగారెడ్డి జిల్లా పరిధిలో తుక్కుగూడలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసన సభ్యులు శ్రీ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి(కె ఎల్ ఆర్) మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు శ్రీ క్యారగారి శ్రీధర్ చేతుల మీదుగా మహేశ్వరం మండల ఎస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా బొల్లెపాక జంగయ్య అను నేను నియామకం పత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎల్మెటి అమరేందర్ రెడ్డి ,కందుకూరు మండలం అధ్యక్షుడు రానా ప్రతాప్ రెడ్డి ,ఓం ప్రకాష్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ, జి రామచందర్ రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షుడు వత్తుల నారాయణ , మహేశ్వరం నియోజకవర్గం ఉప అధ్యక్షుడు మైత్రి ఆనంద్, ఐఎన్టియుసి మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు నడికూడ శివ,సీనియర్ నాయకులు బి జంగయ్య, ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు కప్పల రాజు, మహేశ్వరం మండలం క్రిస్టియన్ మైనారిటీ కో ఆర్డినేటర్ స్వామి, మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ ఉప అధ్యక్షుడు బాట రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత

ఇందిరమ్మ బీమా భరోసా:



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత ఇందిరమ్మ బీమా భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని చైర్మన్ ప్రవీణ్ ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని కారణాలతో మరణించినప్పుడు, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గోపాలరెడ్డి, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి, కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు సంధ్యారాణి అశోక్ కుమార్, గణేష్, అశోక్, ప్రశాంత్, సమీ, కో ఆప్షన్ సభ్యులు మోయిన్, సొసైటీ డైరెక్టర్ మల్లికార్జున్, నాయకులు పూర్ణ, శ్రీనివాస్, భరత్, మధు, శ్రీకాంత్, చిన్న మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ దగ్ధం

మన సాక్షి గొంతుక/ హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని ముచ్చర్ల నాగటి చెరువు కింద శుక్రవారం విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ వరి కోత మిషన్ కాలి బుడిదైంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముచ్చర్ల గ్రామానికి చెందిన రైతు కిష్టయ్య తన వ్యవసాయ పొలంలో హార్వెస్టర్ మిషన్ తో వరి కోస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు ఒక్కసారిగా మిషన్ పై పడటంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించి హార్వెస్టర్ పూర్తిగా దగ్ధమైనట్లు స్థానికులు వెల్లడించారు. ఈ విద్యుత్ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని కలగకపోవడం అదృష్టమని స్థానికులు అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి కిందికి వేలాడుతున్న వైర్లను సరిచేసి రైతులకు పశువులకు ఎలాంటి హాని కలవకుండా చూడాలని స్థానికులు విద్యుత్ అధికారులను వేడుకొన్నారు.

వేద మంత్రాలతో మార్మోగిన కొండగట్టు.. ఘనంగా చందనోత్సవ వేడుకలు



మల్యాల, నవంబర్ 20(మన సాక్షి)జగిత్యాల జిల్లా మల్యాల మండలం ?కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించబడుతున్న చందనోత్సవ మహోత్సవాలు అత్యంత వైభవంగా, సంప్రదాయబద్ధంగా జరుగుతున్నాయి. వేద మంత్రాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, మరోవైపు భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.?భద్రాచలం నుంచి పట్టువస్త్రాల సమర్పణచందనోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం తరఫున కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. భద్రాచలం నుంచి తీసుకువచ్చిన పట్టువస్త్రాలకు కొండగట్టు దేవస్థాన అధికారులు, ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ఎదుర్కొని స్వామివారి సన్నిధికి తీసుకువచ్చి సమర్పించారు.యాగశాలలో పూజలు.. రాజగోపురంపై కలశాలుమరోవైపు యాగశాలలో వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో వివిధ వైదిక పూజా కార్యక్రమాలు, హోమాది క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇదే క్రమంలో ఆలయ ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా రాజగోపురంపై పవిత్రమైన కలశాలను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లతో ఆలయ రాజగోపురం నూతన శోభను సంతరించుకుంది.?బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ దేవస్థానాన్ని సందర్శించి, భద్రతా ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనారెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ, పార్కింగ్, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A0237
మన సాక్షి
గొంతుక



పెళ్లి వేడుకల్లో పాల్గొన్న రామన్నపేట మండల

బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్ ప్రతినిధి
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన జల్లెల్ల మత్స్యగిరి వివాహము చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వివిఆర్ గార్డెన్ లో జరగగా అట్టి వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పోషబోయిన మల్లేశం నాయకులు ఆవుల నరేందర్, జెట్టి శివప్రసాద్, మోటి నరేష్, ఆవుల శ్రీధర్, చిన్నపాక రమేష్, నల్ల సైదులు, సుర్వి రమేష్, కొండగడప చింటూ, జడల శాంతి, ఎర్రబోయిన వెంకటేష్, ముత్యాల నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం కార్యక్రమంలో

పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్ ప్రతినిధి
నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంఘనంగా జరిగింది.నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నూతన వధువు వరులను ఆశీర్వదించిన టిఆర్ఎస్

ప్రధాన కార్యదర్శి మోటే నరేష్

మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్ ప్రతినిధి
రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్వి నకిరేకల్ నియోజకవర్గ నాయకుడు జల్లెల్ల మచ్చగిరి, రిషిక దంపతులను వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన కొమ్మయి గూడెం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మోటే నరేష్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.



రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా వత్తుల

నారాయణ నియామకం

(మనసాక్షిగొంతుక మహేశ్వరం నవంబర్ 20:)రంగారెడ్డి జిల్లా
మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసన సభ్యులు కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి(కేఎల్ఆర్) మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు శ్రీ క్యారగారి శ్రీధర్ చేతుల మీదుగా రంగారెడ్డి జిల్లా ఏస్సి డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ గా వత్తుల నారాయణ అను నేను నియామకం పత్రం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎల్మెటి అమరేందర్ రెడ్డి,కందుకూరు మండలం అధ్యక్షుడు రానా ప్రతాప్ రెడ్డి ,ఓం ప్రకాష్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ, జి రామచందర్ రంగారెడ్డి జిల్లా ఉప అధ్యక్షుడు,మహేశ్వరం నియోజకవర్గం ఉప అధ్యక్షుడు మైత్రి ఆనంద్, ఐ ఎన్ టి యు సి మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు నడికూడ శివ,సీనియర్ నాయకులు బి జంగయ్య, ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ అధ్యక్షుడు కప్పల రాజు, మహేశ్వరం మండలం క్రిస్టియన్ మైనారిటీ కో ఆర్డినేటర్ స్వామి, మహేశ్వరం మండలం ఎస్సి డిపార్ట్మెంట్ ఉప అధ్యక్షుడు బాట రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ఠ

మొదటి రోజు వేడుకలు ఘనంగా ప్రారంభం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండనాగరం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం మొదటి రోజు గురువారం ఘనంగా ప్రారంభమైంది,కాకతీయ కాలంనాటి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రతిష్ఠా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి,మొదటి రోజున గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, జలాధివాసం వంటి సంప్రదాయ క్రతువులు నిర్వహించారు, పండితులు మంత్రాలు చదువుతుండగా భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు, మహిళలు పసుపు కుంకుమలతో, మామిడి తోరణాలతో ఆలయాన్ని అలంకరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,కార్తీక పౌర్ణమి పర్వదినాన స్వామి విగ్రహ ప్రతిష్ఠ పూర్తి కానుంది,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొల్ల నర్సిరెడ్డి, సర్పంచ్, ఇజ్జగిరి రాములు, కొల్ల మహిపాల్ రెడ్డి, పూజారి జంగిలి శ్రీరామ్ గురుస్వామి, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

30 లక్షలతో పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి పనులు..



మనసాక్షి పెద్దపల్లి ప్రతినిధి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో డియంఎఫ్టి నిధుల ద్వారా రూ. 30 లక్షల రూపాయలతో 03 వ వార్డులోని గౌరెడ్డిపేట బిటి రోడ్డు నుండి శాంతినగర్ బ్రిజ్ వైపు వరకు సీసీ రోడ్డు ఉ డ్రైనేజీ నిర్మాణం కోసం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ..అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం రోజున పెద్దపల్లి మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...పెద్దపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవాలని, ఎల్నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రైతులకు సాగు విధానాలపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయ, సంబంధిత అధికారులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు.ఎల్నినో ప్రభావం వ్యవసాయ రంగంపై పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు తెలిపారు. వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు సంభవించే పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని రైతులు తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి, అనువైన పంటల ఎంపిక, సాగు పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇస్తోందని, రైతులకు అవసరమైన సమాచారం ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. అధికారులు గ్రామాలను సందర్శించి రైతులతో సమావేశాలు నిర్వహించాలని, ఆరుతడి పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకునేలా రైతులను చైతన్యపరచాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. కొనుగోలు కేంద్రాలను గ్రామ సర్పంచులు క్రమం తప్పకుండా సందర్శించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి విశేష స్పందన..



తిరుమలాయపాలెం, నవంబర్ 20):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి తిరుమలాయపాలెం మండలంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పథకం అమలులో భాగంగా మొదటి రోజునే మండలంలోని 45 గ్రామపంచాయతీలకు గాను 36 గ్రామపంచాయతీల్లో నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా మొత్తం 1,585 మంది లబ్ధిదారుల వివరాలను నమోదు చేసినట్లు ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుటుంబానికి అండగా నిలిచే సంపాదించే వ్యక్తికి ప్రమాదవశాత్తు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామపంచాయతీల పరిధిలో ప్రత్యేక నమోదు శిబిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు.శిబిరాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, సంబంధిత సిబ్బంది సమన్వయంతో నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల ప్రజలు ఉత్సాహంగా శిబిరాలకు తరలివచ్చి తమ కుటుంబాల్లో సంపాదించే యజమానుల పేర్లు, అవసరమైన వివరాలను బీమా పథకంలో నమోదు చేసుకుంటున్నారని వెల్లడించారు.మిగిలిన గ్రామపంచాయతీల్లో కూడా నమోదు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబ భద్రత కోసం బీమా నమోదు ప్రక్రియలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

ఇందిరమ్మ బీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా



మన సాక్షి చౌడాపూర్, నవంబర్ 20:రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై చౌడాపూర్ మండల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని నీరసబ్ తండా,మల్కాపూర్, ఈర్లవాగు తండా,గ్రామాల్లో ప్రజలకు పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రధాన ఉద్దేశమని నాయకులు వివరించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్‌చార్జి శ్రీనివాస్ పాల్గొని పథకం అమలు, నమోదు ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.ఈ పథకం కింద అర్హులైన కుటుంబంలోని ఒక సంపాదించే వ్యక్తికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. బీమా పొందిన వ్యక్తి మరణిస్తే నామినీకి రూ. 5 లక్షల బీమా మొత్తం అందుతుందని, ఇందుకు సంబంధించిన ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు.నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులైన ప్రతి కుటుంబం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో లేదా ప్రత్యేక నమోదు శిబిరాల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలను సమర్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎలపాటి అశోక్ కుమార్, ఎంపీడీవో ఇన్‌చార్జి శ్రీనివాస్, సర్పంచులు నారాయణ, నవీన్ కుమార్, లావణ్య, రామాంజనేయులు, సవిత, రాజు, ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, చింగు నాయక్, మాన్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, సలీం, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, దామోదర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాము, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింహులు, యాదయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఈ పథకంపై ప్రజల్లో అవగాహన పెంచుతూ నమోదు ప్రక్రియను విస్తృతం చేయాలని నాయకులు కోరారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20 ఖమ్మం డివిజన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల వినియోగం వలన విద్యార్థుల ఆరోగ్యం, చదువు మరియు మానసిక ఎదుగుదల పై ప్రతికూల ప్రభావం చూపుతుందని, మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల వ్యక్తులతో పాటు వారి కుటుంబాలు, కూడా నష్టపోతాయని అటువంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మన భవిష్యత్ మన చేతుల్లో ఉందని దానిని మంచిగా మలచుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు మన సొంతం అవుతుందని, మన భావి జీవితానికి మనమే రూపకర్తవమని తెలిపారు. మాదకద్రవ్యాల ప్రమాదాల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు “మీలో ఎవరు కోటీశ్వరుడు” కార్యక్రమంలో సోమిరెడ్డి కి ఎదురైన అనుభవాల గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకు న్నారు. ఆయన తన అనుభవాలను పంచుకుంటూ, వివిధ పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో వివరించారు. లక్ష్యాన్ని ముందే నిర్ణయిం చుకుని, సిలబస్‌ను అర్థం చేసుకుని, ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివి సాధారణ పరిజ్ఞానాన్ని పెంచు కోవాలని, గత ప్రశ్నపత్రాలు, మాక్ టెస్టుల ద్వారా సాధన చేయాలని చెప్పారు. ఓటమికి వెనకడుగు వేయకుండా పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యా ర్థినులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామయ్య, నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ వి రమ్య, ఎస్ఐ వెంకన్నచందు, ఉపాధ్యా యులు మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాలపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమం ప్రారంభం



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్
నర్సింలు నవంబర్ 20చేగుంట మండలం కర్ణాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఘనంగా ప్రారంభించారు.ప్రతి కుటుంబానికి ఒక భరోసా అనే నినాదంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఉండేందుకే ఈ పథకాన్ని తీసుకువచ్చినట్లు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబం తప్పకుండా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో అధికారులు ఇంటింటి సర్వే ద్వారా నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తారని తెలిపారు. మహిళలు, రైతులు, కూలీలు అందరూ ఈ పథకం గురించి తెలుసుకొని లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చేగుంట తహసీల్దార్ బాల లక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ హేమ భార్గవి, ఏపీఎం దుర్గాప్రసాద్, కార్యదర్శి పుష్పలత, గ్రామ సర్పంచ్ దుర్గా రాములు గౌడ్, ఉప సర్పంచ్ శివ, మహిళా సంఘ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా



అశ్వారావుపేట ఆర్సీ, మనసాక్షి గొంతుక ప్రతినిధినియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సలహా, సూచనల మేరకు శు క్రవారం మండలంలోని నారాయణపురం పంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీఓ రాంరెడ్డి, నారాయణపురం సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య, ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, సెక్రటరీ క్రాంతి కుమార్, జిపిఓ కె రమేష్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా, 18 నుండి 59 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ అర్హులు, రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తి ఈ పథకానికి అర్హులు, కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మడకం కుమారి మాట్లాడుతూఅర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఫ్రీ బస్సు, గృహ జ్యోతి, పెన్షన్లు, రైతు భరోసా, రైతు బీమా, గ్రామ డెవలప్మెంట్ పథకాలు వంటి అనేక పథకాలను గ్రామ అభివృద్ధి కొరకు ప్రవేశపెట్టడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఆరు పంచాయతీల్లో 268 దరఖాస్తులు:అశ్వారావుపేట మండలంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం మొదటి విడత (ఫేజ్-1) కార్యక్రమాన్ని శుక్రవారం ఆరు గ్రామ పంచాయతీల్లో ప్రారంభించగా 268 దరఖాస్తులు వచ్చాయి. గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల వివరాలు చూస్తే రామన్నగూడెంలో 37, పాత అల్లిగూడెంలో 31, నారాయణపురంలో 35, జమ్మిగూడెంలో 69, నారంవారిగూడెంలో 41, పాతరెడ్డిగూడెంలో 55 చొప్పున వచ్చాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీఓ, సంబంధిత గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, సర్పంచులు పాల్గొన్నారు.

సమాజ సేవకు అంతర్జాతీయ గౌరవం



మనసాక్షి , పెద్దపల్లి, ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నిరుపేదలకు అండగా నిలుస్తూ, విశిష్ట సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన కల్లెపెల్లి విజయ సాగర్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఆయన సేవలను గుర్తించిన జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన విజయ సాగర్, గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రజలకు విశేష సేవలందించారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఉచితంగా గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు నేత్రదానం, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. కృత్రిమ కాళ్ల తొడుగుల పంపిణీ, ఉచిత మందుల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదలకు అండగా నిలిచారు. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకలో విజయ సాగర్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఆచార్యులు డాక్టర్ అబ్రహం పాల్, డాక్టర్ బెన్ స్టోర్క్, డాక్టర్ లియోన్, డాక్టర్ ఎమిలే, డాక్టర్ ఎలిజబెత్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విజయ సాగర్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత చేరువై, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తన ప్రస్థానంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం. దైవాజ్ఞ శర్మ, సినీ నటుడు దొరైస్వామి, వేములవాడ రాజకుమార్, టీవీ వ్యాఖ్యాత శిల్పిక, మహిళా సేవా సమితి అధ్యక్షురాలు జ్యోతి, మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

బంగారు బాబుతో సెల్ఫీలు దిగి ముచ్చట పడిన

అభిమానులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి:శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11 వ శతాబ్దానికి చెందిన మహిమగల పురాతన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం గోల్డ్ మ్యాన్ కొండా విజయ్ కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారు బాబు విజయ్ కుమార్ మాట్లాడుతూ మొదటిసారి మరకత శివాలయానికి వచ్చానని, ఎన్నో రోజుల నుండి తాను శివాలయానికి రావాలని అనుకున్న రాలేకపోయానని, కార్తీక మాసంలో శివాలయానికి రావడం స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించడం నా పూర్వజన్మ సుకృతమని తెలియజేశారు. ప్రశాంతమైన వాతావరణంలో శివాలయం ఉండడం, సుమారు గంటసేపు ఉన్న సమయం తెలియకుండా ఉన్నానని చెప్పారు. స్వామివారి దయతో అందరూ బాగుండాలని స్వామివారిని కోరుకున్నట్టు పేర్కొన్నారు. మరల సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో మరకత శివాలయానికి వస్తానని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో బంగారు బాబు పాల్గొని స్వయంగా భక్తులకు వడ్డించారు. బంగారు బాబును చూసి ఆయన అభిమానులు సెల్ఫీలు దిగి ముచ్చటపడ్డారు. ఆలయ చైర్మన్ కడకంచి కుమార్ యాదవ్, బంగారు బాబును స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A0237
మన సాక్షి
గొంతుక

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై వ్యాఖ్యలు సహించం
-బహిరంగ క్షమాపణ చెప్పాలి: దైద రవీందర్



మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్ ప్రతినిధి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ తెలిపారు. ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దైద రవీందర్ మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై మాట్లాడే నైతిక హక్కు పున్న కైలాష్ కు లేదు. పదవుల కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం.– కోమటిరెడ్డి బ్రదర్స్ నల్గొండ జిల్లాలో ఒక బ్రాండ్.– పార్టీ క్రమశిక్షణ గురించి మాట్లాడే ముందు మీ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటిస్తున్నారా? కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోటో అయినా పెడుతున్నారా?– డీసీసీ అధ్యక్షుడిగా చేపట్టిన తర్వాత క్షేత్రస్థాయిలో ఎంత పర్యటించారు? కార్యకర్తలను ఎంత కలిశారు?– కేవలం పది మందితో ప్రెస్ మీట్ పెడితే పార్టీ బలోపేతం అవుతుందా? –డీసీసీ అధ్యక్షుడిగా కొనసాగడానికి పున్న కైలాష్ కు నైతిక అర్హత లేదు, వెంటనే రాజీనామా చేయాలి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి,కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సుంక బోయిన నరసింహసీనియర్ నాయకులు ఛత్రపతి, బొల్లెపల్లి సర్పంచ్ వల్లపు శ్రీనివాస్ రెడ్డి, ఆరేగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యామ్, అన్నారం సర్పంచ్ సైదులు, ముక్కామల శేఖర్, మాజీ డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, మాద లింగస్వామి గౌడ్, చెరుకు యాదగిరి తదితరులు పాల్గొన్నారు

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశం



మనసాక్షి పెద్దపల్లి ప్రతినిధి:శుక్రవారం 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సమావేశంలో భాగంగా చైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ పెద్దపల్లి అంతటి అన్నయ్య గౌడ్ అధ్యక్షతన ఆరు రోజులు వివిధ పోటీలో పాల్గొన్న కళాశాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడినది ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ ప్రస్తుతం యువత విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియా లో వీడియో చూస్తూ సమయాన్ని వృధా గీస్తున్నారు ఈ సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించి పుస్తక పఠన చేసి విజ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షలు హాజరై ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలనిమరో ముఖ్య అతిథి డి ఎల్ పి ఓ. ఆఫీసర్ దేవిక మాట్లాడుతూ విజ్ఞానం ఒక సముద్రం ఎంత తెలుసుకున్నా తక్కువే ఖాళీ సమయం గ్రంథాలయానికి కేటాయించాలని తద్వారా విజ్ఞానం పెంచడం అవకాశం ఉంటుందని అన్నారు ఇంచార్జ్ కార్యదర్శి శ్రీమతి ఎం కనక లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేవలం 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకొని పుస్తకాన్ని ఇంటికి తీసుకుపోయి చదువుకోవచ్చు దీని ద్వారా విజ్ఞానం పొందవచ్చు అని అన్నారులిజిల్లా గ్రంథాలయ సంస్థ, పెద్దపల్లి చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు జిల్లా కలెక్టర్ సహకారంతో 5 కోట్ల రూపాయలతో గ్రంథాలయ భవనం నిర్మించబడుతున్నది అతి త్వరలో మూడు అంతస్తుల గ్రంథాలయ భవనం నిర్మించబడుతున్నద ఈ భవనంలో ఆడవారికి మగవారికి చిన్నపిల్లలకు చదువుకోడానికి వీలుగా ప్రత్యేకమైన గదిలు నిర్మాణం చేయబడుతుంది అని అన్నారులిఈ ముగింపు సమావేశంలో రంగోలి పోటీల్లో గాయత్రీ పాఠశాలకు చెందిన మహాలక్ష్మి మరియు షణ్ముఖ ప్రియా లకు మొదటి బహుమతి జిల్లా పరిషత్ హై స్కూల్ పెద్దపల్లి సాయి వీక్షనీ, లక్ష్మీ ప్రసన్న ద్వితీయ బహుమతి కన్సోలేషన్ బహుమతి సింధు మరియు అమృత గాయత్రి పాఠశాలలిమహిది పోటీల్లో ప్రధమ బహుమతి గాయత్రీ విద్యాసంస్థలు శబ్నం అంజుమ్‌లిద్వితీయ బహుమతి నాబియా రైసింగ్ సన్ పాఠశాలకు కన్సిలేషన్ బహుమతి ఆయిషా సిద్ధిఖ రెండవ కన్సోలేషన్ బహుమతి, షాన్వి గాయత్రి పాఠశాల కు ఇవ్వబడినదిజూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ గఫార్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లో పెద్దపల్లి సి ఆర్ పి బాలసాని వెంకటేష్ శ్రీనివాస్ పరిరక్షణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుందరగిరి శ్రీనివాస్ పరిరక్షణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ గ్రంథా పాలకుడు యునుస్ ఖాద్రి, గ్రంథపాలకురాలు బి. కవిత గ్రంథాలయ సిబ్బంది . స్వరూప, షేర్ ఖాన్, జి. సదానందం, ఆర్. సంపత, ఎం. సంపత్ కుమార్, కె. శ్రీనివాస్ పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు ,పాఠకుడు పాఠకురాలు. వివిధ కళాశాల పాఠశాల కి చెందిన విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పొంగులేటి శ్రీనన్న ఆర్థిక భరోసా.. 48 మృతుల కుటుంబాలకు రూ.4.80 లక్షల ఆర్థిక సహాయం



తిరుమలాయపాలెం నవంబర్ 20 (మన సాక్షి గొంతుక)ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన తిరుమలాయపాలెం మండల పరిధిలోని 48 కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆర్థిక భరోసా అందించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి సూచన మేరకు, క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.4,80,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.తిరుమలాయపాలెం, బాలాజీనగర్ తండా, పిండిప్రోలు, తెట్టెలపాడు, తిప్పారెడ్డిగూడెం, అజ్మీర తండా, పడమటి తండా, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రుతండా, మేడిదపల్లి, సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి, రఘునాథపాలెం, మంగలిబండ తండా, సోలిపురం, పైనంపల్లి, బీరోలు, దమ్మాయిగూడెం, తిమ్మక్కపేట, ఎర్రగడ్డ తదితర గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందజేశారు.మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ ఆధ్వర్యంలో ఈ సహాయ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం, వారి కష్టాల్లో భాగస్వామ్యం కావడం లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి సహకారంతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతోందని నాయకులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం కొంత ఊరటనిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల అశోక్ ఉపాధ్యక్షులు సామ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంద్ర గోపాలరావు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం రాజశేఖర్ సర్పంచ్ లు మోర అనిల్ రెడ్డి సంఘు బత్తుల స్వాతి సుమన్ రెడ్డి నునావత్ సమ్మక్క అశోక్ గండు చంద్రయ్య ధరావత్ మురళి గుమ్మడి దేవాభిక్షం అజ్మీర నీలిమ బాలాజీ రేపాకుల సుభద్ర పత్తి నాగేశ్వరరావు ఓర వెంకటేశ్వర్లు బానోత్ సుజాత అనిల్ కుమార్ మండల యూత్ ప్రెసిడెంట్ దూదిమెట్ల వెంకట్, చామకూరి శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, షేక్ సలీం, పుసులూరి రమేష్ చామకూర్ రమేష్ కత్తుల మధు రావూరి యాకూబ్ రావు దొడ్డ గురవయ్య పదమ్తు నరసింహారావుత దితరులు పాల్గొన్నారు

నాగుపల్లిలో ఇందిరమ్మ భీమా
తొలి నమోదు కార్యక్రమం



అశ్వారావుపేట ఆర్సీ, మనసాక్షి గొంతుక ప్రతినిధితెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో తొలి నమోదు కార్యక్రమాన్ని దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గ్రామానికి చెందిన చిలకా లక్ష్మీదేవి పేరుతో తొలి ఆన్‌లైన్ నమోదును స్వయంగా ప్రారంభించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, తహశీల్దార్ మద్దినేని మురళి, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కక్కిరాల రమేష్, మద్దిశెట్టి సత్యప్రసాద్, రవికుమార్, స్థానిక సర్పంచ్ శ్రీనివాసరావు, కుంపటి వేణు తదితరులు పాల్గొన్నారు

ప్రతి కుటుంబానికి రూ 5 లక్షల బీమా భరోసా



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం మరో చారిత్రాత్మక సంక్షేమ పథకం నవంబర్ 19 వ తేదీ నుండి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం" ప్రవేశ పెట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీ కొక్య తండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ సైదా నాయక్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఇందిరమ్మ కుటుంబ బీమా" పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా మరో కీలకమైన సంక్షేమ పథకాన్ని ప్రారంభించడమే దీనికి నిదర్శనమన్నారు. కుటుంబంలో అనుకోని కారణాల వల్ల సభ్యులు ఎవరైనా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ పాలనలో రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేయనున్నారన్నారు. ఈ పథకం ద్వారా ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పించడం ప్రజా పాలన ప్రధాన లక్ష్యమన్నారు ఈ ప్రతిష్టాత్మక ఇందిరమ్మ భీమా సంక్షేమ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామ న్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకే అందిస్తూ సంక్షేమ కార్యక్ర మాలను వివరించడంతో పాటు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా చేయుతనం దిస్తూ కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఇందిరమ్మ భీమా సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ధన్యవాదాలు ! తెలుపుతున్నామన్నారు.

రామన్నపేట పద్మశాలి కాలనీలో మైసమ్మ గుడి

ఏరియాలో నీళ్ల సమస్య



మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్ ప్రతినిధి
రామన్నపేట పట్టణ కేంద్రంలో పద్మశాలి కాలనీలో మైసమ్మ గుడి ఏరియాలో సుమారు సంవత్సరం నుండి మంచినీటి సరఫరా లేక అనేక ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతిలకు చెప్పిన ఫలితం శూన్యం తక్షణమే ఆ ప్రాంతంలో ఒక నూతన బోరు పైప్లైన్ వేసి సుమారు 25 ఇండ్లకు గ్రామపంచాయతీ నీటి సరఫరా ఇవ్వాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇందిరమ్మ కుటుంబం జీవిత బీమా పథకం ఏర్పాటు

ప్రత్యేక అధికారి కె. రాఘవరెడ్డి



మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్ ప్రతినిధి
రామన్నపేట మండలం లో,మండల ప్రత్యేక అధికారి, కె రాఘవ రెడ్డి ,రామన్న పేట గ్రామ పంచాయతీ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పతకం ఏర్పాట్లు, ఆన్లైన్ లో వివరాలు నమోదు ను, పరిశీలన చేసి, తప్పులు లేకుండా ఎంటర్ చేయాలి అని, కార్యదర్శి, ఆపరేటర్ లకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఆవుల రాములు, ఎంపీవో రఫీ, ఉప సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



మనసాక్షి పెద్దపల్లి ప్రతినిధి:స్థానిక పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ చిన్నారులు 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా పాటలు, రంగోలి, మెహెందీ పోటీలలో పాల్గొనడం జరిగింది. రంగోలి పోటీలలో మొదటి బహుమతి కే .సోహల్య, కే . నందినీపటేల్ (8వ తరగతి)పాటల పోటీలలో..దివిజ(8వ తరగతి) రెండవ బహుమతి... సింధు,ఏ . అమృత (10వ తరగతి) కన్సోలేషన్ బహుమతిమెహెందీ పోటీలలో.. ఈశాన్వి,జె .శ్రైత్రిక(9వ తరగతి) కన్సోలేషన్ బహుమతి గెలుపొందడం జరిగింది.వీరిని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయల ఛైర్మెన్ అంతటి అన్నయ్యగౌడ్ బహుమతి ప్రదానం చేసినారు. పాఠశాల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజనీదేవి ప్రిన్సిపాల్, అధ్యాయపక బృందం అభినందించినారు.

పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ కి యంగ్ లీడర్షిప్ అవార్డ్



మన సాక్షి గొంతుక ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళనం కార్యక్రమంలో కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ కి యంగ్ లీడర్షిప్ అవార్డ్ రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ మరియు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు రజనీకాంత్ చేతుల మీదగా అందుకోవడం జరిగింది... ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తాటిపల్లి సుధీర్ చేస్తున్న వివిధ స్వచ్ఛంద కార్యక్రమాలకు గాను ఈ అవార్డ్ రావడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మెండెం కిరణ్, రజనీకాంత్, మోహన్,గౌతమి, రాకేష్, విజయ్ మరియు యువతి యువకులు పాల్గొన్నారు.

బయ్యన్నగూడెంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





సత్తుపల్లి /వేంసూరు మండలం మన సాక్షి న్యూస్ 20 నవంబర్ బయ్యన్నగూడెంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.శుక్రవారం పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ రూ.5 లక్షల కుటుంబ బీమా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదాలు, కుటుంబ సభ్యుల మరణం వంటి విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

తీగల కృష్ణారెడ్డి కి ఘన సన్మానం...



మన సాక్షి గొంతుక / తొర్రూర్ నవంబర్ 20.టీయూడబ్ల్యూహెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన తీగల కృష్ణారెడ్డిని గురువారం తొర్రూరు మండల యూనియన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. యూనియన్ సూచనలు, సలహాల మేరకు ప్రతి మండలంలో యూనియన్లను బలోపేతం చేసి, సమర్థవంతంగా నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల యూనియన్ అధ్యక్షుడు ఆకుతోట యాకన్న, ప్రధాన కార్యదర్శి ఎడ్ల మహేష్, కోశాధికారి చెడపాక పోల్ రాజు, ఉపాధ్యక్షులు సుమన్, రమాకాంత్, సీనియర్ జర్నలిస్టులు నారాయణరాజు, గజ్జల వినోద్ రెడ్డి, బందు శ్రీధర్, తాటికొండ సదాశివ రావు , ఇమ్మడి రాంబాబు, విక్రం, అమీర్, వెల్తూరి పూర్ణచందర్, వేల్పుగొండ రమేష్, జలగం శివ, మంగళ పెళ్లి నాగరాజు, బోట్ల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమం సర్పంచ్ మారే పల్లి మల్లారెడ్డి



మన సాక్షి గొంతుక నవంబర్ 20 వీరమల్ల రమేష్ గౌడ్
ప్రతినిధి కొమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా తెలియజేయునది, రేపు 21.11.2026 రోజున ఉదయం 11 గంటలకు కొమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి అధ్యక్షతన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం కార్యక్రమం కలదు. ఇట్టి కార్యక్రమం కు పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు హాజరు కాగలరు.
గమనిక: లబ్ధిదారులు తమ రేషన్(ఎఫ్ ఎస్ సి) కార్డు నెంబర్ ,తమ మొబైల్ ఫోన్ వెంట తీసుకుని రాగలరు. మారేపల్లి మల్లారెడ్డి సర్పంచ్ కొమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ

చోడారం గ్రామానికి చెందిన యాట చెన్నయ్య

పరామర్శించిన చైర్మన్ ముప్పా



వేంసూరు మండలం మన సాక్షి న్యూస్ :20 నవంబర్ మండల పరిధిలోని చోడారం గ్రామానికి చెందిన యాట చెన్నయ్య ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న వఱ.ం+×ణజ చైర్మన్ గౌరవ ముప్పా విజయబాబు వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు ముప్పా అభిమానులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి అడ్లూరి.



జగిత్యాల జిల్లా నవంబర్ 20 ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన అజయ్ లతిక లకు శుక్రవారం వివాహం జరుగగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన వదువరులను ఆశీర్వాదించారు. ఈసందర్భంగా నూతన వధూవరులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.